



జ్ఞాన యోగం


విచారణ

వేమన ఒక క్రియా యోగి








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. మహానుభావులైన సాధకులు, జిజ్ఞాసువులు జ్ఞాన ప్రచారార్థం తాము సేకరించిన విలువైన గ్రంధాలను **ఆర్కైవ్** వెబ్ సైట్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ సైట్(https://archive.org), గూగుల్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **ఆర్కైవ్** వారి వెబ్ సైట్: https://archive.org/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని

సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు*

ఆర్కైవ్ వారి వెబ్ సైట్:

https://archive.org/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

వేమన ఒక క్రియా యోగి

ఓం నమో శ్రీ యోగానందగురవేనమః

నేను ఒక క్రియాయోగిని. నా ధ్యానసమయములో ఒకసారి యోగివేమన గురించి ధ్యానము చేశాను. ఆ సమయములో ఆ మహాయోగిని ఈ విధముగా ప్రశ్నించాను:

నీవు వ్రాసిన పద్యములలో యోగము గురించి ప్రస్తావన ఏమీలేదు, పైగా వినురవేమా, వినురవేమా అని స్వంత డబ్బా కొట్టుకుంటావేమిటి? అని అడిగాను. దానికి ఆ మహాయోగి ఈవిధముగా ఒక్కొక్క పద్యమునకు అంతరార్థము స్ఫురింపచేశాడు ఆ మహాయోగి. ఆ అంతరార్థమునుబట్టి ఆ మహాయోగి ఒక క్రియాయోగి అనిఅర్థము అయినది. అందులో మచ్చుకు కొన్ని పద్యములు పొందు పరుస్తున్నాను:

1) చెప్పులోనరాయి చెవులోన జోరీగ
కంటిలోన నలుసు కాలులోన ముల్లు
ఇంటిలోన పోరు ఇంతింత కాదయా
విశ్వదాభిరామ వినురవేమా

వినురవేమా అనగా వేరయిన మనసుతో వినురా అని అర్థము..

వేరయిన మనసు అనగా స్థిరమయిన మనసు అని అర్థము.

స్థిరమయిన మనసుతో చెవులోన జోరీగ అనగా గొంతులోని విశుద్ధ చక్రములో ఉపాంశు రీతిలో జోరీగ మాదిరిగా ఓంకారాన్ని చెప్పులోనరాయి అనగా మనస్సులో చెప్తూ రాయి.

ఇంటిలోన పోరు ఇంతింత కాదయా అనగా 'దేహో దేవాలయోప్రోక్తః జీవోదేవః సనాతనః '

ఈ దేహమే ఒక ఇల్లు. ఆ ఇంటిలోని పోరు అనగా ఇంద్రియములపోరు అనగాఇంద్రియములు

అనగా కన్ను సినిమాచూద్దామని, నోరు నానా గడ్డితిందామని వగయిరా , అనుకుంటూ

ఉంటాయి. కనుక ఓంకారాన్ని మనస్సులో చెప్తూ రాసుకుంటూఉంటే, అప్పుడు కంటిలోన నలుసు కాలులోన ముల్లు అనగా లోపల ఉన్న అజ్ఞానాన్ని నలుసును అనగా అజ్ఞానాన్ని కంటావు. ఓంకారాన్ని మనస్సులో చెప్తూ రాసుకుంటూఉన్నావు కాబట్టి లోపలి ముల్లుఅనగా అజ్ఞానము కాలిపోతుంది.

తాత్పర్యము ఏమిటంటే, ఓంకారాన్ని మనస్సులో చెప్తూరాసుకుంటూ ఉంటే, ఇంటిలోని ఇంద్రియములపోరు బాధతప్పి, మనలోని అజ్ఞానాన్ని కంటాము. అది కాలిపోతుంది.

అంతరంగమందు అభవునుద్దేశించి నిలిపిచూడచూడనిలుచుగాక

బాహ్యమందు శివుని భావింపనిలుచునా విశ్వదాభిరామ వినురవేమా 2

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,

మెడని నిఠారుగా ఉంచి చూపుడువేలును రెండుకనులమధ్య ఉంచి పాలభాగమునకు ఆనించి కొద్ది కొద్దిగా ఆవేలు కొనని పైకెత్తుతూ చూస్తూ ఉండాలి. ఆ కొన కనబడుట ఆగినచోట దృష్టిని నిలుపవలెను. దీనిని కూటస్థములోదృష్టి నిలుపుట అందురు. దీనినే అంతరంగమందుదృష్టి నిలుపుట అనికూడా అంటారు. అనగా అంతర్ముఖమగుట. అంతర్ముఖ దృష్టిని అభ్యాసము చేయగా చేయగా దృష్టి స్థిరమగును. శివుని పొందుకు అనగా పరమాత్మ పొందుకు అంతర్ముఖ దృష్టి అత్యవసరము. ఇది ఒక క్రియాయోగ ప్రక్రియ. పరమాత్మ పొందుకు స్థిర శ్వాస లేక స్థిర మనస్సు అవసరము. శ్వాసని స్థిరము చేసిన మనస్సు స్థిరమగును. మనస్సు స్థిరము చేసిన శ్వాస స్థిరమగును. అనగా ఒకటి స్థిరమయిన రెండవది తనంతటతానె స్థిరమగును. చంచలశ్వాస లేదా చంచలమనస్సు చంచలదృష్టికి లేదా బాహ్యదృష్టికి కారణమగుచున్నది. అనగా కన్ను, ముక్కు లాంటి ఇంద్రియ విషయములు బాహ్యమందు సంచరించును. కనుక బాహ్యమందు శివుని భావింప, నిలుచునా అనగా అంతర్ముఖమవనిది శివుని పొందు సాధ్యమా అని అర్థము. సాధ్యముకాదు..

అడవిదిరుగజిక్కదాకసమునలేదుఅవనితీర్థయాత్రలందులేదు

ఒడలుశుద్ధిచేసిఒడయనిచూడరా విశ్వదాభిరామ వినురవేమా 3

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,

అడవులలోదిరిగినాచిక్కదుపరమాత్మపొందు,ఆకాశములోచిక్కదు, భూమిమీది తీర్థయాత్రా స్థలము లందునూ దొరకదు. ఒడయని అనగా పరమాత్మని కేవలము ఒడలు అనగా స్థూల, సూక్ష్మ మరియు కారణ శరీరములు శుద్ధిచేసిన యడలచూడగలవురా సాధకుడా అని అర్థము.

అదిమిమనసునిలిపిఆనందకేళిలోబ్రహ్మమయుడుముక్తిబడయగోరు
జిహ్వరుచులచేత జీవుండు చెడునయా విశ్వదాభిరామ వినురవేమా 4

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
అదిమిమనసునిలిపి అనగా మనసు స్థిరము చేసి బ్రహ్మమయుడు అనగా బ్రహ్మ సాధకుడు ఆనందకేళిలో అనగా పరమానందప్రాప్తి బడయగోరు అనగా పొందగోరును.. జిహ్వరుచులచేత జీవుండు చెడునయా అనగా నాలుక, చెవి, చర్మము, కన్ను, ముక్కు లాంటి ఇంద్రియసుఖములతో మనిషి ఇంద్రియలోలుడై జననమరణ చక్రములోబడి చెడిపోవును.

అనగనగ రాగ మతిశయిల్లుచునుండు తినగ తినగ వేము తీయనుండు
సాధనమునపనులు సమకూరు ధరలోన విశ్వదాభిరామ వినురవేమా 5

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
ఏ విధముగా తినగ తినగ వేము తీయగా నుండునో అదేవిధముగా అనగనగ రాగ మతిశయిల్లుచునుండు అనగా ఓంకార ఉచ్చారణ చేయగా చేయగా శోబిల్లుతుంది
ఆ ఓంకార ఉచ్చారణ సాధనమున ధరలోని అనగా ఈ భూమిమీదిమనిషి చేయవలసిన సాధనా పనులు సమకూరును.

ఆత్మలోనశివుని అనువుగా శోధించి నిశ్చలముగ భక్తినిలిపెనేని
సర్వముక్తుడౌను సర్వంబుతానౌను విశ్వదాభిరామ వినురవేమా 6

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
అంతర్ముఖమై నిశ్చలమైన భక్తితో చక్కగా శోధించి తనలోనే పరమాత్మను సందర్శించవలెను. బ్రహ్మవిద్ బ్రహ్మైవభవతి అనగా బ్రహ్మజ్ఞానము కలిగినవాడే బ్రహ్మ అగును. ఆ విధముగా, చేసిన సాధకుడు అన్నింటినుండి విముక్తిపొంది, సర్వము తానె అగును.

ఆత్మలోని సొమ్ము అంజనమునజూచి అంటితిరుగునట్టియతడుయోగి
పుంజుగూటినుండిపొద్దెరింగియుకూయు విశ్వదాభిరామ వినురవేమా 7

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
అంజనము అనగా కూటస్థములోని మూడవకన్ను. ఆ జ్ఞాననేత్రములో కనబడు ఆత్మలోని సొమ్ము అనగా పరమాత్మప్రకాశమును జూచి, దానినే అంటిబెట్టుకొని, కోడిపుంజు పొద్దు తెలిసి వెంటనే కూసిన విధమున, తిరుగునట్టి అనగా ఆస్పందనముతో మమైకమయినట్టి యతడు యోగి.

ఆలుసుతులుమాయ అన్నదమ్ములుమాయ తల్లిదండ్రులుమాయ తానుమాయ
తెలియనీదుమాయ దీనిల్లుపాడాయ విశ్వదాభిరామ వినురవేమా 8

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
మాతా నాస్తి, పితా నాస్తి, నాస్తి,బంధు సహోదరాః అర్థం నాస్తి, గృహం నాస్తి, తస్మాత్ జాగ్రత జాగ్రతః
మా అనగా కాదు, య అనగా యదార్థం.
భార్యాపుత్రులు, అన్నదమ్ములు, తల్లిదండ్రులు, స్వయంగా తాను, తను నివసించే ఇల్లు అనగా ఈ శరీరము అన్నీ యదార్థం కాదు అని తెలియనీయదు ఈ మాయ అనగా పరమాత్ముని స్వప్నము.

ఇహమువిడువఫలము యింపుగగలదనిమహిని బలుకువారిమతముకల్ల
ఇహములోనఫలమునెసగుట కానరో విశ్వదాభిరామ వినురవేమా 9

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
ఈ లోకములోని ఫలములు ఇక్కడనే విడుచుట మంచిదనే చెప్పే వారి మతము కుదరనిపని. ఇక్కడి మంచి చెడు ఫలములు మనవెంట జన్మజన్మలు పడుతూనే ఉండుననే విషయము గ్రహించు.

ఉన్నఘనతబట్టిమన్నింతురేగాని పిన్నపెద్దతనములెన్నబోరు
వాసుదేవువిడిచి వసుదేవునెంతురా విశ్వదాభిరామ వినురవేమా 10

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
నీవు చేసే సాధనాతీవ్రతనుబట్టి, ఘనతనుబట్టి మన్నింతురేగాని, సాధకుడు చిన్నవాడా లేక పెద్ద వాడా అని చూడరు ప్రజలు. వాసుదేవుని అనగా శ్రీకృష్ణునికి పూజలు చేయుదురేకాని, పౌండ్రక వసుదేవునికి పూజలు చేయరు కదా.

ఎరుక కన్నను సుఖ మేలోకమునలేదు యెరుక నెరుగ నెవని కెరుక లేదు
యెరుక సాటి యెరుక యెరుకయే తత్వంబు విశ్వదాభిరామ వినురవేమా 11

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
పరమాత్మ నాలో ఉన్నాడు అనే పరిపూర్ణమైనజ్ఞానమే ఎరుక. అదియే బ్రహ్మజ్ఞానము. ఆ ఎరుక కన్నను అనగా ఆ జ్ఞానముకన్నా సుఖము ఏ లోకమునను లేదు. అది సాధనద్వారా తెలిసు కొనవలయును. ఆ జ్ఞానము ఎవ్వనికీ లేదు. బ్రహ్మజ్ఞానమునకు సాటి బ్రహ్మజ్ఞానమే. అదే తత్వము.

కట్టెయందునిప్పుగాననిచందాన తనువునందునాత్మతగిలియుండు
మరుగుదెలిపిపిదపమార్గొనవలెనయా విశ్వదాభిరామ వినురవేమా 12
వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
కట్టెయందు మండేగుణముఉంటుంది, అది కనబడదు. అదేవిధముగా శరీరములోని కూటస్థుడగు ఆత్మ దృగ్గోచరముకా దు. ఆ రహస్యం తెలిసిన పిదప పద్ధతి మార్చుకొని సాధన చేయవలెను.

కడకనఖిలమునకు నడినాళమందున్న వేగుచుక్కవంటివెలుగుదిక్కు
వెలుగుకన్నదిక్కువేరెవ్వరున్నారు విశ్వదాభిరామ వినురవేమా 13
వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
బ్రహ్మాండమునకు దాని మధ్యనున్న వేగుచుక్కవెలుగువంటి పరమాత్మప్రకాశమే ఆధారము. ఆ ప్రకాశమునకు మించి వేరే దిక్కు లేదు.

చదువు చదువకున్న సౌఖ్యంబులును లేవు చదువు చదివెనేని సరసుడగును
చదువు మర్మమెరిగి చదివిన చదువురా విశ్వదాభిరామ వినురవేమా 14
వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
విద్య నేర్చుకున్న సంస్కారము తత్తదుపరి సౌఖ్యము కలుగును. కాని మర్మమెరిగి చదివిన చదువు చదువురా అనగా పరమాత్మ పొందుతెలుపు సా విద్యా ఆధ్యాత్మ విద్యా, ఆధ్యాత్మిక విద్యయే అసలైన విద్య. అదే మర్మమెరిగి అనగా పరమార్థము తెలిసుకొని చదవటము.

చిత్తశుద్ధి గల్గి చేసిన పుణ్యంబు కొంచెమైన నదియు కొదువగాదు
విత్తనంబు మర్రి వృక్షంబునకు నెంత? విశ్వదాభిరామ వినురవేమా 15
వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
అపిస్వల్పస్య త్రాయతే మహతో భయాత్. అని గీతా వాక్యము. యోగ సాధన కొంచెము చేసిననూ, అది భయంకరమైన సంసార దుఃఖమునుండి పోగొట్టును. ఆ విధముగా, యోగ సాధన వలన కలిగే

చిత్తశుద్ధి, నది కొంచెమైనను, మన భయమును పోగొట్టును. మర్రి వృక్షము పెద్దదైననూ దానివిత్తనము చిన్నదేగదా.

జనన మరణములకుతను స్వతంత్రుడుగాడు మొదట కర్తగాడు తుదను కాడు
నడుమకర్తననుటనగుబాటుకాదొకో విశ్వదాభిరామ వినురవేమా 16

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
అవ్యక్తాదీనిభూతాని వ్యక్తమధ్యానిభారత, అవ్యక్తనిధనాన్యేవ తత్రకాపరిదేవనా (గీత 2—28), గీతలో చెప్పినదికూడా ఇదే.

బ్రతుకులన్నిమాయ భవబంధములుమాయ తెలివిమాయ తన్నుతెలియమాయ
మాయదెలియువాడె మర్మజ్ఞుడగు యోగి విశ్వదాభిరామ వినురవేమా 17

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
మా అనగా కాదు, య అనగా యదార్ధము, మాయ అనగా యదార్ధము కాదు.
బ్రతుకులన్ని యదార్ధము కాదు, సంసారబంధములు యదార్ధము కాదు, మాయ యొక్క తెలివితో తననుతానూ తెలిసికోలేకపోయే. సాధనద్వారా ఇది యదార్ధము కాదు అని తెలుసుకొన్నవాడే అసలైన యోగి.

బ్రహ్మమనగవేరెపరదేశమునలేదు బ్రహ్మమనగ తానెబట్టబయలు
తన్నుతానెరిగినతానెపోబ్రహ్మంబు విశ్వదాభిరామ వినురవేమా 18

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
బ్రహ్మము అనగా పరమాత్మ. పరమాత్మ వేరే దేశమున లేక లోకమున లేదు. తనే బ్రహ్మము. తనను తాను తెలిసుకొనిన తనే బ్రహ్మము అగును. భగవాన్ రమణ మహర్షి కూడాను 'నేను ఎవరిని' అని తెలిసికోమంటారు.

మనసులోనేపుట్టె మాయసంసారము మనసు విరిగెనేని మాయతొలగు
మనసునిల్పెనేని మహి తానే బ్రహ్మము విశ్వదాభిరామ వినురవేమా 19

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
యదార్ధము కాని సంసారము మనసులోనే పుడుతుంది. మనసు విరిగితే మాయతొలగుతుంది. సాధనతో మనసుని స్థిరపరచవలయును. అపుడు తానె బ్రహ్మమగును.

మాటలుడగకున్న మంత్రంబు దొరకదు మంత్రముడగకున్న మదికుదురదు
మనసునిల్పకున్న మరి ముక్తిలేదయా విశ్వదాభిరామ వినురవేమా 20

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
మన్ త్రాయతే ఇతి మంత్రః అనగా మనస్సును రక్షించేది మంత్రము. ఓంకారోచ్చారణ చేసి చేసి ఆగినప్పుడు ఆ నిశ్శబ్దములో మంత్రము (ఓంకారము) వినబడును. ఆ ఓంకారము వినబడుట ఆగినప్పుడు మనస్సు స్థిరమగును. దీనిసే కేవల నిశ్శబ్దము అందురు. ఆ నిశ్శబ్దములో స్థిరమయిన మనస్సే శుద్ధ మనస్సు. అప్పుడు ముక్తి లభించును. ఇదంతా క్రియాయోగ ప్రక్రియ.

మాయలోన బుట్టి మాయలోన బెరిగి మాయ దెలియ లేని మనుజుడేల
మాయ దెలియువాడు మహిమీద ధన్యుండు విశ్వదాభిరామ వినురవేమా 21

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
మా అనగా కాదు, య అనగా యదార్థము, మాయ అనగా యదార్థము కాదు.
మాయలోనే బుట్టి మాయలోన బెరిగినప్పటికీ మనుజుడికి ఈ మాయ తెలియుటలేదు. సాధనతోనే మాయ తెలియును. భూమిమీద ఈ మాయ తెలిసినవాడే ధన్యుడు.

రామనామజపముచే మున్ను వాల్మీకి పాపి బోయడయ్యు బాపడయ్యె
కులము ఘనము గాదు గుణమె ఘనమ్మురా విశ్వదాభిరామ వినురవేమా 22

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
రామనామజప సాధనచే పూర్వము వాల్మీకి బ్రహ్మజ్ఞానము పొందిన బ్రాహ్మణుడయ్యెను.
ఏకులములో జన్మించినా సాధనా గుణము ఉంటే ఘనుడగును.

లోను జూడ జూడ లోకాభిరామంబు బయలు జూడ జూడ బంధనంబు
తన్ను జూడ జూడ తారకబ్రహ్మంబు విశ్వదాభిరామ వినురవేమా 23

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
అంతర్ముఖమైన మోక్షము, బహిర్ముఖమైన సంసారబంధనం, తనను తాను అనగా తన శ్వాసను తాను చూచుకుంటున్నట్లయితే పరమాత్మలో మమైకము. క్రియాయోగ సాధనలో ఇది ఒక ప్రక్రియ.

వేదవిద్యలెల్ల వేశ్యలవంటివి భ్రమలబెట్టి తేటపడగ నీవు
గుప్తవిద్య యొకటే కులకాంతవంటిది విశ్వదాభిరామ వినురవేమా 24

వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
వేదవిద్యలన్నీ మనుజుడు ఏమి చేయాలి ఏమి చేయకూడదో తెలియని స్థితిని కలగజేసి ఒక్కొక్కప్పుడు తికమక పెడతాయి. పరమాత్మపొందుకు సరిఅయిన దారి చూపించగలది గుప్తమైన క్రియాయోగ విద్య మాత్రమె.

వాక్కు వలన గలుగు పరమగుమోక్షంబు వాక్కు వలన గలుగు వరలు ఘనత
వాక్కు వలన గలుగు నెక్కుడైశ్వర్యముల్ విశ్వదాభిరామ వినురవేమా 25
వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
వాక్కు అనగా ఓంకారోచ్చారణ. దానివలన ఘనత,ఐశ్వర్యము,మరియు మోక్షము అన్నీ కలుగును.

శిలను ప్రతిమజేసి చీకటింటనుబెట్టి మొక్కవలదికనుమూఢులార
ఉల్లమందు బ్రహ్మముండుట తెలియుడీ విశ్వదాభిరామ వినురవేమా 27
వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
విగ్రహపూజవలన ఉపయోగము శూన్యము, హృదయములోనే ఉన్న పరమాత్మను యోగ సాధనద్వారా తెలిసికొనవలయును.

ఉప్పుకప్పురంబు ఒక్కటై ఉండు చూడ చూడ రుచులు జాడ వేరు
పురుషులందు పుణ్యపురుషులు వేరయా విశ్వదాభిరామ వినురవేమా 28
వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
యోగీ భోగీ ఉప్పు కర్పూరము లాగా ఒక్కటిగానే ఉంటారు చూడటానికి. కాని వారి వారి అభిరుచులు వేరుగా ఉంటాయి. డాక్టర్ చదవితే డాక్టర్ వెంకట్రావ్, లా చదవితే లాయర్ వెంకట్రావ్ లాగా, అలాగే బ్రహ్మవిద్ బ్రహ్మైవ భవతి అనగా బ్రహ్మ జ్ఞానము తెలిసినవాడు బ్రహ్మే అవుతాడు. అలాగే పురుషులందే పుణ్యపురుషులయినయోగులు వేరుగా ఉంటారు.

గంగిగోవుపాలు గంటెడైనను చాలు కడివెడైననేమి ఖరముపాలు
భక్తికలుగుకూడు పట్టెడైనను చాలు విశ్వదాభిరామ వినురవేమా 29
వినురవేమా అనగా వేరయిన అనగా స్థిరమనసుతో వినురా ఓ సాధకుడా,
గంగిగోవు అనగా మేరుదండము లేదా వెన్నెముక. యోగికి నిఠారుగా కూర్చొని ధ్యానము చేయుటకు మేరుదండము చాలా అవసరము. పాలు అనగా భాగము.

అహంకారముతో చేసే పూజలకంటే, మేరుదండముతో నిటారుగా కూర్చొని చేసే ధ్యానము భాగము కొంచెము సమయమయిన చాలు. భక్తికలుగుకూడు అనగా అదే నిజమయిన భక్తి కలుగచేయును.

ఆకుమీదివ్రాత అందరికి తెలియు చేతిలోనివ్రాతచెప్పవచ్చు
తోలుకిందివ్రాతదొడ్డవాడెరుగును విశ్వదాభిరామ వినురవేమా 30

ఆకు అనగా ఆధునిక ప్రపంచములో కాగితముమీదివ్రాత చదువుకున్న వారు అందరూఅర్థము చేసికోవచ్చు. చేతిలోనివ్రాతను హస్తసాముద్రికము నేర్చుకున్నవారుచెప్పవచ్చు. తోలుకిందివ్రాత అనగా బ్రహ్మరాత కేవలము ఆ పరమాత్మకిమాత్రమే తెలుసు.

ఇంద్రియములుబట్టిఈడ్చుచునుండగా వెర్రిమనుజుడేల వెదకుశివుని
ఇంద్రియములురోసి ఈశునిజూడరా విశ్వదాభిరామ వినురవేమా 31

ఇంద్రియలోలుడైన వెర్రిమనుజుడు శివుని వెదకలేడు. క్రియాయోగసాధనతో కలిగిన వైరాగ్యముతో ఇంద్రియవ్యాపారములను అరికట్టి పరమాత్మని పొందవలయును.

ఇల్లునాలివిడిచి ఇనుపకచ్చలుగట్టి వంటకంబునీటివాంఛలుడిగి
ఒంటినున్నంత యంత ఒదవునా తత్వంబు విశ్వదాభిరామ వినురవేమా 32

ఇల్లు, పెళ్ళాంబిడ్డల్ని వదిలి కాలికి ఇనుప చెప్పులు వేసికొని తిరిగినా, నీరు ఆహారములకు దూరమై ఒంటరిగానున్నంత మాత్రాన తత్వజ్ఞానము అబ్బదు. దానిని క్రియాయోగసాధనతో పొందవలయును.

ఇహము విడువఫలముయింపుగగలదని మహినిబలుకువానిమతముకల్ల
ఇహము లోనఫలము నెసగుట గానరో విశ్వదాభిరామ వినురవేమా 33

మాయలో అనగా సంసారములో ఉంటూ మాయ(సంసారము)ని జయించుట సాధన ద్వారా నేర్చుకొనవలయును. అంతేగానిసంసారము వదలమని గాదు.

ఒడలబూదిబూసి జడలుధరించిన ఒడయుడైన ముక్తి బడయలేడు.
తడకబిర్రుబెట్ట తలుపుతో సరి యౌనె విశ్వదాభిరామ వినురవేమా 34

శరీరమంతా బూడిద బూసికొని జడలు ధరించినతమాత్రాన ముక్తి పొందాడు. తడిక ఎంతగట్టిదైనా తలుపుతో సరిగాదు. యోగసాధన ద్వారానే ముక్తి సాధ్యము.

చిత్తశుద్ధి గల్గి చేసిన పుణ్యంబు కొంచెమైన నదియు కొదువగాదు
విత్తనంబు మర్రివృక్షంబునకునెంత విశ్వదాభిరామ వినురవేమా 35

అపిస్వల్పస్య త్రాయతే మహతో భయాత్. ఈ యోగసాధన స్వల్పముగా చేసినా మహత్తరమైన సంసార భయమును పోగొడుతుంది అని గీతా వాక్యము. మర్రివిత్తనము చిన్నదే. దానిలోనుండి వచ్చేది అతిపెద్దదైన మర్రివృక్షం. కనుక యోగసాధన వలన చిత్తశుద్ధి కలగును. ఆ పుణ్యము కొంచెమైనను చాలా మంచిది.

జనన మరణములకు తను స్వతంత్రుడుగాడు మొదట కర్తకాడు తుదనుకాడు
నడమకర్తననుట నగుబాటుకాదొకో విశ్వదాభిరామ వినురవేమా 36


అవ్యక్తాదీని భూతానివ్యక్తమద్యాని భారత. గీత 2వ అధ్యాయము సాంఖ్యయోగము లోని 28 వ శ్లోకము నాకు ప్రతీక. వేమన ఎంతటి మహాయోగియో దీనినిబట్టి అర్థమగుచున్నది. మనిషి పుట్టుకకు పూర్వము కనబడకయు, పుట్టిన పిదప కనబడుచును, మరణించిన పిదప మరల కనబడకయు యున్నవి. అట్టి శరీరము నాది యని శోకించుట అవివేకము.

తోలుకడుపులోన దొడ్డద్దవాడుండంగ రాతిగుళ్ళనేల రాశిబోయ
రాలుదేవులైన రాశులు మింగవా విశ్వదాభిరామ వినురవేమా 37

ఇక్కడ విగ్రహపూజని నిరశిస్తున్నారు యోగి వేమన. పరమాత్మ మనలోనే ఉండగా రాతిగుళ్ళచుట్టూ తిరుగుటవ్యర్థము. జడమైన రాళ్ళే దేవుళ్ళైతే ధన రాశులను మింగుతాయి.

బెసికంటివాని పెంపారమదినిల్పి పూజసేయవలెనుబుద్ధినిల్పి
ఆత్మపూజకంటే అదనంబులేదయా విశ్వదాభిరామ వినురవేమా 38

రెండు భ్రూమధ్యముల మధ్యనున్న ప్రదేశమును కూటస్థము అంటారు. మెడ నిఠారుగాఉంచి కూటస్థములో దృష్టిని నిల్పి, బుద్ధినిల్పి, మనస్సు స్థిరం చేసి పూజ అనగా ధ్యానము చేయవలెను.



అప్పుడు

తీవ్రమైన లోతైన ధ్యానములో యోగి ఆత్మను కూటస్థములో అద్భుతమైన ప్రకాశముగాను, శుద్ధజ్ఞానముగాను మరియు ఓంకార నాదముగాను అనుభూతి పొందుతాడు. దీనినే మూడవ నేత్రము లేదా శివుని మూడవ లేదా బేసికన్ను అంటారు. అంటారు. ఎన్ని ప్రవచనములు విన్ననూ ఈ అనుభూతిని మనిషి పొందలేడు. కేవలము ధ్యానము ద్వారానే ఈ అనుభూతిని మనిషి పొందగలడు.. ధ్యానము ద్వారా పొందిన జ్ఞానమే జ్ఞానము. దీనినేఆత్మపూజ అంటారు. దీనిని మించినదేదియు లేదు.

బ్రతుకులన్నిమాయ భవబంధములుమాయ తెలివి మాయ తన్ను తెలియమాయ
మాయ దెలియువాడె మర్మజ్ఞుడగు యోగి విశ్వదాభిరామ వినురవేమా 39

బ్రతుకులు, సంసారబంధములు, తెలివి, చివరికి తనను తాను తెలియనీయకుండా చేసేది అన్నీ మాయ పనే. క్రియాయోగ సాధనతో ఈ మాయను గ్రహించి దానికి అతీతముగా ఎదిగినవాడే మాయ యొక్క మర్మము తెలిసిన యోగి.

బ్రహ్మమనగ వేరే పరదేశమునలేదు బ్రహ్మమనగ తానె బట్టబయలు
తన్ను తానెరిగిన తానె పో బ్రహ్మంబు విశ్వదాభిరామ వినురవేమా 40

బ్రహ్మమనగ వేరే పరదేశమునలేదు, బ్రహ్మవిద్ బ్రహ్మైవ భవతి అనగా బ్రహ్మజ్ఞానము తెలిసినవాడే బ్రహ్మ కనుక తననుతాను తెలిసికొన్నచో తానె బ్రహ్మము.

మనసులోనిముక్తి మరియొకచోటను వెదకబోవువాడు వెర్రివాడు
గొర్రెచంకబెట్టిగొల్ల వెదకినట్లు విశ్వదాభిరామ వినురవేమా 41

మనయేవ మనుష్యాణాం బంధమోక్ష కారణం. మనస్సే బంధానికి గాని మోక్షానికి కారణం. గొర్రెచంకలో బెట్టుకొని గొల్లవాడు వెతికిన చందమున మనస్సుని స్థిరము చేసి కోవడమే మోక్షము.

మనసులోనేపుట్టెమాయసంసారము మనసు విరిగెనేని మాయతొలగు
మనసునిల్చెనేనిమహితానేబ్రహ్మము విశ్వదాభిరామ వినురవేమా 42

సంసారము అనేది చంచలమనస్సు వలన కలుగుతున్నది. క్రియాయోగ సాధనతో మనస్సు స్థిరము అయితే తానే బ్రహ్మము అవుతాడు.

ముక్తిగానలేనిమూర్ఖజనులకెల్ల బట్టబయలుజేసి పరమపదము
దారిజూపుఘనుడుదైవంబుగాదొకో విశ్వదాభిరామ వినురవేమా 43

గురువు గొప్పతనమును వివరించారు యోగి వేమన ఇక్కడ. సాధకులకి ముక్తికై దారిజూపే ఘనుడే దైవములాంటి గురువు.

రాతిబొమ్మకేల రంగైన వలువలు గుళ్ళు గోపురములు కుంభములును
కూడుగుడ్డ తానుకోరునా దైవంబు విశ్వదాభిరామ వినురవేమా 44

ఇక్కడ విగ్రహారాధనను నిరశిస్తున్నారు మహాయోగి. పరమాత్మ సర్వశక్తిమంతుడు, సర్వవ్యాపి, మరియు సర్వజ్ఞుడు. అటువంటిది ఆయనని క్రియాయోగ సాధనతో సాధించవలయును. అంతేగాని రాతిబోమ్మలను రంగు రంగుల గుడ్డలతో అలంకరించి, గుళ్ళు గోపురములు కట్టి ఆ రాతి విగ్రహాలకి ఆహారము అర్పించుట అనేది మూర్ఖత్వము. అన్నీ తానె అయిన పరమాత్మ కూడుగుడ్డ కోరడు.

వాక్కువలన గలుగు పరమగు మోక్షంబు వాక్కువలన గలుగువరలుఘనత
వాక్కువలన గలుగునెక్కుడైశ్వర్యముల్ విశ్వదాభిరామ వినురవేమా 45

ఓంకారోచ్చారణవలన ఎంత ఉత్తమమైనదో వివరిస్తున్నారు మహాయోగి. ఓంకారోచ్చారణవలననే మోక్షం, ఘనత, ఐశ్వర్యములు కలుగును.

శిలను ప్రతిమజేసి చీకటింటనుబెట్టి మొక్కవలదికను మూఢులార
ఉల్లమందుబ్రహ్మముండుట తెలియుడీ విశ్వదాభిరామ వినురవేమా 46

విగ్రహారాధనను ఖండిస్తున్నారు మహాయోగి. రాయిని ప్రతిమగా జేసి చీకటింటనుబెట్టి మొక్కవలదికను మూఢులార. ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి అని గీతావాక్యము. పరమాత్మహృదయములోనే ఉన్నాడు. శిలలలో వెతకటము తెలివిహీనత.

సకలతీర్థములను సకలయజ్ఞంబుల తలుగొరిగినంత ఫలము గలదె
తలలుబోడులైన తలపులుబోడులా విశ్వదాభిరామ వినురవేమా 47

అన్ని పుణ్యక్షేత్రములలోను, యజ్ఞసమయముల లోను, తామసికతను తీసివేయటానికి తద్వారా యోగసాధనలో ఆలోచనలు రాకుండా ఉండటానికి ప్రతీకగా తలలుగొరిగించుకుంటారు. తలలు బోడు లైనంత మాత్రమున తలపులుబోడులా అనగా ఆలోచనలు రాకుండా ఉంటాయా?

హృదయమందు నున్న ఈశుని దెలియక శిలలకెల్ల మ్రొక్కు జీవులార
శిలలనేమియుండుజీవులందేకాక విశ్వదాభిరామ వినురవేమా 48

విగ్రహారాధనను ఖండిస్తున్నారు మహాయోగి. హృదయమందు నున్నపరమాత్మను తెలిసికో. శిలలలో ఏమీలేదు. మనలోనే ఉన్న పరమాత్మను సాధనతో దక్కించుకోవలయును.

.